
కథ

# శ్రేయస్సైన అలజడి

- పి.వి.బి.శ్రీరామమూర్తి



''కుంతీ!.... ఆగు! నిన్నే!''

తిరుమల కొండలమీద ప్రభాత సమయపు శీతల వాయువులు శరీరాన్ని పులకింప చేస్తుంటే... అంతకంటే గగుర్పాటు కలిగించే ఆ పిలుపు, కమ్మనైన ఆ కంఠం కూతురితో మాట్లాడుతూ నడుస్తోన్న విశ్వపతిని మరింత ఆశ్చర్య చకితుణ్ణీ, ఆనంద పరవశుణ్ణీ చేసింది.

మూడు, నాలుగేళ్ళలా కనిపించే ఆ పాప లేడిపిల్లలా పరుగుతీస్తోంటే, ఆమెను పట్టుకోటానికి ఆమె వెంట పరుగులాటి నడకతో వెళ్తోంది బహుశా ఆమె తల్లేనేమో! తెల్లని శరీరం, పోనీటెయిల్ జడ మీద నుంచి మంచులాటి తెల్లని ముసుగు గాలికి తొలగింది. ఆమె పక్క ఆరేళ్ళ అబ్బాయి, ప్రక్కనే ఆరడుగుల అందమైన నడివయసు వ్యక్తి!... అతడామె పతి కావచ్చునేమో!

ఆ జంట విశ్వపతికి 'ఒకరికొకరు దేవుడు కుదిర్చిన జంట'లా కనిపించారు. వారికి తగ్గ సంతానమే చూపుకు ఆదృష్టవంతుల్లా కనిపించారు.

''నీ కందుకే చెప్పా! దాన్ని నేనెత్తుకుంటానంటే వినవు. నడిపిస్తానన్నావ్. ఓ ప్రక్క కార్లూ, జీపులూ! అమ్మ ఇక్కడ లేదు కాబట్టి సరిపోయింది'' అని అతను ముందుకు పరుగెత్తి ఆ పాపను పట్టుకున్నాడు. దొరికినట్టే దొరికి పాప తప్పించుకుంది. అనుకో కుండా కాలికి అడ్డంగా వచ్చి విశ్వపతి చేతికి చిక్కిందా పాప.

''ఏయ్, దొంగా! దొరికిపోయావ్'' అని ఎత్తుకున్నాడు.

టపటపా రెప్పలల్లార్చింది. చేరడేసి కళ్ళు మెరిసిపోతున్న మేనికాంతి నుదుటిమీద పడుతోన్న నల్లని జుట్టు, పుష్టికరమైన ఒళ్ళు. ఎంతో చనువున్న వ్యక్తిని చూసినట్టు ముఖం లోకి చూసి, విశ్వపతి మీసాలు లాగింది.

''నా గడ్డం, మీసాలు భయం వెయ్యలేదూ?'' అని విశ్వపతి అంటే అడ్డంగా తలూపింది.

''డాడీ నాకివ్వరూ? ఎత్తుకుంటాను'' అని విశ్వపతి చేతుల్లోంచి పాపను తీసుకుని ముద్దాడింది కూతురు.

''కుంతీ మంచి పేరు పెట్టారంకుల్!''

''నీకు కుంతీ అనే పెట్టాలనుకున్నానమ్మా. మీ అమ్మకా పేరు నచ్చలేదు. నువ్వు మగపిల్లాడిగా పుడితే 'విశ్వామిత్ర' అని పెట్టాలనుకున్నా. అమ్మకిష్టం లేని పేరెందుకని 'ప్రీతి' అని పెట్టాను.''

''బలేబలే. ఆశ్చర్యంగా ఉందే. మా అత్తగారూ ఆమె కూతురుకి 'కుంతీ' కొడుక్కి 'విశ్వామిత్ర' అని పెట్టాలనుకున్నారట. కుంతీ ఎన్నోకష్టాలూ, అవమానాలు పడిందని వాళ్ళత్తగారా పేరొద్దన్నారట. చివరికి పట్టుపట్టి కొడుక్కి మాత్రం 'విశ్వామిత్ర' అని పెట్టుకున్నారు. 'విశ్వం' అని పిలుస్తారు ఈయన్ని.''



అందామె కళ్ళు చక్రాల్లా త్రిప్పుతూ ''మరో విషయం తెలుసాండీ, మా అత్తగారి పేరూ, మీ పాప పేరూ ఒకటే'' అంది.

''అరె! మా డాడీ పేరూ విశ్వపతి! 'విశ్వం' అంటారు. మా ఇంట్లో!''

''అలాగా'' అందరూ ఆశ్చర్యపోయారు.

విశ్వం గుండెల్లో అలజడి. అవ్యక్త రసానుభూమి ఏవో... ఏ నాటివో మధుర స్మృతులు!

***

విశ్వపతి డిగ్రీ చదువుతోన్న రోజులు! ప్రీతిశర్మ మార్వాడీల అమ్మాయి. విశ్వపతి క్లాస్మేటు ప్రీతీ శర్మ తండ్రి కమలనాథ్ వాళ్ళ ప్రక్క వీధిలోనే. రాజస్థాన్ నుండి వ్యాపారం కోసం ఆంధ్రా వచ్చి స్థిరపడ్డారు. జనపనార నాట్ల సీజన్లో చుట్టుప్రక్కల రైతులు అతని దగ్గర డబ్బు అప్పుగా తీసుకుని, నార దిగుబడి కాగానే బళ్ళతో తెచ్చి ఇచ్చి రావలసిన పైకం తీసికెళ్ళారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు వాళ్ళ నాదుకుని మంచివానిగా పేరు తెచ్చుకున్నాడు. ప్రీతి అతని ఏకైక సంతానం. ఒక్కసారి చూస్తే మళ్ళీమళ్ళీ చూడాలనిపించే రూపసి!

రోజూ విశ్వం ఇంటి ముందు నుంచే వెళ్తున్నా ఎప్పుడూ కన్నెత్తి చూసే అలవాటు లేని ప్రీతి – ఒక రోజు ఆమె వస్తోన్న సమయానికి వరండాలో నిల్చున్న విశ్వపతితో ''ఈ రోజు కాలేజీకి రాలేదేం?'' అనే సరికి త్రుళ్ళిపడ్డాడు.

''ఆ... రాలేదండీ!'' అన్నాడు తడబడుతూ.

ఆమె చిన్నగా నవ్వి ''రాలేదనే అడిగాను'' అనేసి, ''మీ చేత ఆ 'కుంతికుమారి' పాటను పాడించుకో వాలి. వస్తా ఓసారి!'' అని మెరుపులా మాయమైంది. ఆమె వెళ్ళినా, ఆమె మాటలు సువాసన పరిమళాన్ని మోసుకొచ్చిన మలయమారుతంలా అతన్ని ఆనం దంలో ముంచెత్తింది. అతనికి స్పృహ వచ్చేసరికి ఒళ్ళంతా చెమట. 'ఈమె నా పాటెప్పుడు వింది?' ఆందోళనా, ఆనందం మిళితమైన ప్రశ్న!

ఆమెను చూసి ఎన్నోసార్లనుకున్నాడు. ఆమెతో ఒక్కసారి మాట్లాడితే చాలని, జన్మ ధన్యమవుతుం దని! కానీ – ఆమె పలకరించింది. ఒళ్ళు పులకరిం చింది. ఆమెకు తనపాట అంత నచ్చినందుకు విశ్వ పతి ఆనంద నాట్యం చేసాడు. ఎన్నోసార్లు విశ్వపతి బెంచ్‌మేట్ – రమేశ్ శర్మ, అతనూ మార్వాడీయే, ''మీ వీధే కదా! ప్రీతి నీతో మాట్లాడుతుందా? ఆc.... నీతో నేం మాట్లాడుతుందిలే'' అన్నప్పుడు విశ్వపతికి రోషం వచ్చేది. నిజానికి రమేశ్‌శర్మ విశ్వపతి కంటే అందగాడే! ఆ విషయం విశ్వపతీ అంగీకరిస్తాడు. ఈ రోజెళ్ళి చెప్పాలనుకున్నాడు ''ఆమెకు నేనన్నా – నా పాటన్నా చాలా ఇష్టమని''.

కానీ – అదంత మంచిపని కాదనుకున్నాడు.

ఇంట్లోకెళ్ళిన విశ్వపతి రెండుచేతులూ గాల్లోకెత్తి 'య్యా' అని అరిచాడు. ''ఏమయిందిరా! ఏంటా ఆనందం'' టీ కప్పుతో వచ్చిన తల్లికేం చెప్పలేక తబ్బి బ్బయ్యాడు. తల్లి వెళ్ళాక 'అమ్మయ్య' అనుకున్నాడు.

ఆ తరువాత ఎన్నాళ్ళో ఎదురుచూసాడు. ఆమె కోసం ఎన్నోపాటలు, ప్రేమగీతాలు ఎంచుకుని ప్రాక్టీసు చేసాడు. 'ప్చ్' ఆమె రాలేదు! ఇంటిముందు నుంచే వెళ్ళినా తనవైపే చూసేదికాదు. పలకరించటా నికి ప్రయత్నించినా నోరు పెగిలేది కాదు. పుట్టెడు నిరాశతో కృంగిపోయే వాడు. 'నేను వేస్ట్ కేండిడేట్ని' అనుకునేవాడు విశ్వపతిలో వెనుకటి హుషారు లేదు. చురుకుతనం లేదు. మార్కులు తగ్గుతున్నాయి. ఇంట్లో తండ్రి చీవాట్లు. కాలేజీలో లెక్చరర్ల మందలిం పులు. విశ్వపతికి తనలో ఈ మార్పుకి కారణం తెలి సినా, మారలేక పోతున్నాడు.

''అసలామెపై ఎందుకింత మమకారం? ఆమె తననేం ప్రేమించలేదే? అయినా ఆమె ఎక్కడ? తనె క్కడ?... ఆమెను మరచిపోవాలి!'' అనే ఆలోచనలతో కాలేజీ నుండి వచ్చిన విశ్వపతి బట్టలు మార్చుకుని, డ్రాయర్‌తోనే మంచమ్మీద అసహనంగా దొర్లుతు న్నాడు. అంతలో–

'విశ్వపతి గారూ' పంచమ స్వరంతో కోయిల. త్రుళ్ళి పడ్డాడు. ఆ గొంతెవరిదో కాదు. ఆమె ఎవరో కాదు 'ప్రీతిశర్మ'. అందాలతీగ, ఆనందం, ఆందోళన కలగలియగా – కంగారుతో మంచం మీద నుండి కిందికి గెంతాడు. బనీనూ లేదు. అంత అందమైన దేహ పుష్టిలేదు. తిరిగిన కండలూ లేవు. గబగబా షరాయి వేసుకున్నాడు. ఆమెలోని కొచ్చేసింది.

ఆనందం! ఆనందం! ఆనందం!

పరుగులిడుతున్న గోదారిలా ఉరకలేస్తోన్న కృష్ణ మ్మలా

''రండి రండి! ఇన్నాళ్ళకు దయ కల్గిందా?''

''ఎదురు చూస్తున్నారా నా రాక కోసం? పోనీ రమ్మని పిలవొచ్చుగా!''

''అంత ధైర్యం లేదు నాకు''.

''మగాళ్ళు మీకే ధైర్యం లేకపోతే సిగ్గు ముసు గులో ఉన్న మేమేం సాహసించ గలం?'' అని ఆమె ప్రక్కనున్న కుర్చీలాక్కొని కూర్చుంది. ''సారీ, మిమ్మల్ని నిలబెట్టేసా''.

''అంతేలెండి'' అని సిగ్గుపడుతోన్న విశ్వపతిని చూసి ''నెవర్‌మైండ్. ఎప్పట్నించో రావాలనుకుంటు న్నానండీ. పొరపాటు నాదే. కాలేజీ నుండి ఏ మాత్రం ఆలస్యం అయినా నాన్న కంగారు పడిపోతారు. ఇవాళ నాన్న కేంపెళ్ళారు. అమ్మ చుట్టాలింటి కెళ్ళింది. వచ్చేసరికి ఆలస్యమవుతుందని చెప్పింది. నా ఇష్టమే. ఇవాళ మిమ్మల్ని విసిగించి నాక్కవలసిన పాటలన్నీ పాడించేసుకుని మిమ్మల్ని దోచేసుకుంటా'' అంది.

విశ్వం కొంచెం తేరుకున్నాడు ''అసలు నేను పాడ తానని మీ కెవరు చెప్పారు?'' అన్నాడు.

''మీ గొంతు చెప్పింది. నా చెవులు చెప్పాయి. ఆ కుంతికుమారి పాట పాడరూ?'' ప్రాధేయపడుతూ అడిగింది. ఆమె చూపులు అతని గుండెల్లో తూపులై దిగాయి. ఆమె మాటలు మకరందపు మూటల య్యాయి. ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు అతన్ని ఉక్కిరి బిక్కిరి చేసాయి. నాగస్వరానికి నాగుపాములా విశ్వం తలూపాడు. విశ్వం తల్లి ''ఏమ్మా బాగున్నావా? లక్ష్మీ దేవి మా ఇంట కాలు మోపినట్టుంది'' అని ఆమె వెళ్ళి డ్రింకు కలిపి తెచ్చింది. ప్రీతి వద్దనకుండా తీసుకుంది. తల్లి వెళ్ళిపోతే బాగుణ్ణనుకున్నాడు. ఆమె విశ్వం చూపులు గమనించినట్లుంది. మెల్లగా కదిలింది.

''ఊ... పాడండి''.

మనసు పురివిప్పింది. గళం మరందం చిమ్మింది. విశ్వం ఆమె అడిగిన పాటను పాడాడు. ఆమె చప్పట్లు కొట్టింది. మరికొన్ని పాటలు అడిగి పాడించుకుంది.

విశ్వం తేలికయ్యాడు.

''అమ్మ వచ్చేస్తుంది మళ్ళీ వస్తా. అంతవరకూ నా కోసం ఎదురు చూస్తూ ఉండండి. మీ పాటలూ నేనూ నెమరు వేసుకుంటూ ఉంటా బై'' అని వెళ్ళింది.

అలా వెళ్ళినామె మూడు మాసాలయినా మళ్ళీ రాలేదు. 'మగాళ్ళు మీకే ధైర్యం లేకపోతే సిగ్గు ముసు గులో ఉన్న మేమేం సాహసించగలం' అన్న ఆమె మాటలు అతన్నేవో లోకాల్లో విహరింపచేసింది. ఆడ పిల్ల అంతకంటే ఎలా చెప్పగలదు? పగలూ – రాత్రీ, నిద్రలోనూ, మెలకువలోనూ ఆమె తలపులే. మధుర భావ తరంగాలలో ఊగిసలాట! ఆమె తలపులు ఎంత ఆశను రేత్తిస్తున్నాయో అంత నిరాశలోనూ ముంచెత్తుతున్నాయి.

కళాశాల రజతోత్సవాలు ప్రకటించారు. తెలుగు లెక్చరరు కళాశాల చరిత్ర మీద పాట రాసారు. దానిని పాడటానికి విద్యార్థి గాయకులు కావాలి. 'మీలో బాగా పాడగల్గిన వాళ్ళు ముందుకురావాలి' అన్నారు. ఎవరూ లేవలేదు. ఇద్దరు, ముగ్గురు ముందుకొచ్చి పాడినా వాళ్ళ గొంతులు వినసొంపుగా లేవు.

''ఎవరూ పాడు పిల్లల్లేరా?'' వ్యంగ్యంగా అన్నా రాయన.

''విశ్వపతి బాగా పాడగలరు'' అంది ప్రీతీశర్మ. అందరూ ఆశ్చర్యంగా ఆమెను చూసారు. ''కమాన్ విశ్వపతీ'' అన్నారు లెక్చరరు. ఫ్రెండ్సు చప్పట్లు, విశ్వ పతి ప్రీతి కళ్ళలోకి చూసాడు. ఆమె కళ్ళు అతనికేవో సంకేతాలిచ్చాయి.

విశ్వపతి 'అది రమణీయ పుష్పవనము' అని మొదలెట్టి అందర్నీ ఆనందాం బుధిలో ముంచెత్తాడు. తెలుగులెక్చరర్ అటూ, ఇటూ వెతుకుతుంటే, ''ఏంటీ సార్, వెతుకు తున్నారు?'' అన్నారు పిల్లలు.


''ఘంటసాల గారు కనిపించట్లేదూ, గొంతే 'కని పిస్తోందీ' అని'' వెంటనే ప్రీతీ అంది. ''ఇదేంటిసార్, మీ ఎదుట ఉంటే!'' అంది.

''మరి సుశీలగారు కావాలి, ఎలా?''

''ప్రీతీ ఉందిగా. అద్భుతంగా పాడుతుంది'' అంది సోనూశర్మ అనే ఆమె దూరపు బంధువు. అందరూ 'ప్రీతి పాడాలి' అని కేకలేసారు. ప్రీతి బెదు రులేకుండా స్టేజిమీద కొచ్చి 'మీరా భజన గీతం' పాడింది.

''మనం సుశీలగారి కోసం చూస్తే, లతామంగే ష్కర్ వచ్చారేంటి? మాకు సుశీలగారు కావాలి'' అన్నారు తెలుగు లెక్చరరు.

ప్రీతి విశ్వం కళ్ళలోకి చూసి 'ముని మంత్రంబునొ



సంగనేల' అని పాడి అందర్నీ మంత్ర ముగ్ధుల్ని చేసింది. విశ్వపతి సిగ్గుపడ్డాడు తనని పాడమని ఆమె అడగ్గానే, అహం భావంతో పొంగిపోయాడే గానీ 'మీకు పాటలొచ్చా?' అని అడగనందుకు. సోనూ శర్మలేచి 'మాకు సుశీల కావాలి' అంది. వెంటనే ప్రీతి సుశీల పాడిన పాట పాడింది. ఆ సాయంకాలం ఆమెను కలిసి ''మీరింత 'అద్భుత గాయని' అని అనుకోలేదు. మీ ముందు నేనెంత?'' అన్నాడు.

''ఆ మాట నేను అనాలి'' అంది ప్రీతి వినయంగా.

కళాశాల రజతోత్సవాల సందర్భంగా ప్రీతి విశ్వపతుల పేర్లు అందరి నోటా సాగాయి. అందరి మనసుల్లో దూరాయి. ఆ తరువాత ఇద్దరూ పలకరించుకోడాలూ, చిరునవ్వులు చిందించుకోడాలు పెరిగాయి. ఆ సంవత్సరమే సిటీలో రెండు, మూడు చోట్ల జరిగిన పాటల పోటీల్లో విడివిడిగానూ, యుగళ గీతాల పోటీల్లోనూ కళాశాల తరఫున పాల్గొంటం విజేతలు కావడం జరిగింది. రమేశ్‌శర్మలో అసూయ పెరిగింది. వీరిద్దరికీ ఏదో సంబంధం ఉందని రూమర్సు సంధించాడు.

విశ్వపతిలో ఉత్సాహం ఉరకలేసింది. ప్రీతి తనదైనట్లు కలలు కన్నాడు. భవిష్యత్తులో ఇద్దరూ పెద్ద గాయనీగాయకులుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోనున్నట్టు ఊహల్లో తేలాడు. నిరంతరం ఆమె ఆలోచనల్లోనే తేలినా ఆమెతో గడిపిన క్షణాలే కరువయ్యాయి. ప్రీతి మాత్రం ఇదేం పట్టనట్టే ఉంది.

ఆ రోజు జులై 10. విశ్వపతి పుట్టిన రోజు. ఆమెను ఆహ్వానించాడు విషయం చెప్పకుండా. అనుకోకుండా సోనూశర్మ ప్రీతితో వచ్చింది. విశ్వపతి గాబరా ఎత్తాడు. ఆమె ముందు మనసు విప్పాలనీ, ఎన్నెన్నో మాట్లాడాలనీ అనుకున్న అతనికి సోనూ రాక ఇబ్బంది పెట్టింది.

''తల్లీ వచ్చావా. ఇవాళ్ళ బాబు పుట్టిన రోజు. నువ్వు రావటం సంతోషం'' అంది విశ్వం తల్లి. ఆమె స్వీట్సు తెచ్చి పేపరు ప్లేటుతో ముందు పెట్టింది.

''నా కొద్దు'' అంది బుంగమూతి పెడుతూ ప్రీతి.

''కోపమా?'' అన్నాడు.

''కాదా మరి? పుట్టినరోజని చెప్పనక్కర్లేదా? సరే రేపే నా పుట్టిన రోజని నేను చెప్పను.'' అని నాలుక కరచుకుంది.

''దొరికి పోయారు'' అని చప్పట్లు కొట్టాడు విశ్వం.

''అయినా నేను పిలవనుగా!''

''మీరు పిలవకపోయినా నేనొచ్చేస్తా''.

''నేను రానివ్వను''.

''గోడ గెంతయినా వచ్చేస్తా'' ఆ మాటకు చప్పట్లు కొట్టింది ప్రీతి.

''ఏమే. బలే ఆశ్చర్యంగా ఉందే. మీ ఇద్దరి పుట్టిన రోజులూ ప్రక్క ప్రక్కనే. అందుకే మీ ఇద్దరూ ప్రేమికులయ్యారు. సారీ, స్నేహితులయ్యారు'' సోనూ మాటలకి కోపంగా చూడబోయి, సిగ్గుతో తలదించుకుంది ప్రీతి.

''సరే, నా బాకీ తీర్చండి'' అంది ప్రీతి.

ఆశ్చర్యంగా చూసింది సోను. 'అదే కుంతీకుమారి పాట' అంది.

''అది సరే. 'కుంతి కుమారి పాట' అంత ఇష్టమా?'' అంది.

''నా మటుకు 'కుంతి' అంటే చాలాఇష్టం. ఆమె గొప్ప భార్య గొప్ప తల్లి. గొప్ప అత్త గారు. ఆమె పడినన్ని కష్టాలూ, అవమానాలూ ఎవరూ పడలేదు. అలాగే విశ్వా మిత్రుడన్నా నా కంత ఇష్టం. ఆయన గొప్పత్యాగశీలి. పరాక్రమవంతుడు పట్టుదల కలవాడు. సృష్టికి, ప్రతి సృష్టి చేయగల తపశ్శక్తి సంపన్నుడు. వశిష్ఠు నంతటి వాని చేత 'బ్రహ్మర్షి' అనిపించుకునే దాకా విశ్రమించని పట్టుదల గలవాడు. నా పిల్లలకి ఆ పేర్లు పెట్టుకుంటూ ఎప్పుడయినా!'' అన్నాడు.

''అవి నాకిచ్చేయరూ?'' అంది ప్రీతి.


''ఎందుకే. మీ ఇద్దరూ కలిసే పెట్టుకోండి'' అంది సోనూశర్మ.

''నువ్వు నోర్ముయ్యవే'' అంది ప్రీతి చిరుకోపంతో గర్వంగా.


అదే కొంప ముంచింది. వారం రోజుల తరువాత కాలేజీ గోడలన్నీ ప్రీతి విశ్వపతుల చిత్రాలు శకుంతలా దుష్యంతుల్లా, మేనకా విశ్వామిత్రుల్లా, కుంతీ సూర్యభగవానుల్లా శృంగార భంగిమలతో ప్రీతి ఒళ్ళో పాపాయి. క్రింది విశ్వామిత్ర. ఇలా రకరకాలుగా!

ఫలితంగా ప్రీతిని కాలేజీ మానిపించేసాడు కమలనాథ్.

కొన్నాళ్ళు ప్రీతి కనిపించలేదు. విశ్వపతికి నిద్రాహా



కవిత



# సాయుజ్యం

నేను
నిన్ను సమీపించి మరణించాను
మిత్రులు జ్ఞాపకాలను
పరిపరివిధాల ఇచ్చిపుచ్చుకుంటున్నారు
శత్రువులు ధనుర్విద్య గురించి
నిర్దాక్షిణ్య యుద్ధ తంత్రం గురించి
దఫదఫాలుగా తప్ప
చెప్పుకోలేకపోతున్నారు
దుకాణంలో బ్యారం చేసే నైపుణ్యం రాదనీ
మార్కెట్టుకు ఎలా వెళ్లాలో తొవ్వ తెలియదనీ
పిల్లలు ఏడుస్తున్నారు
తల్లులు తలుచుకు శోకం పెడుతున్నారు
లోకం లోలకంగా కదులాడుతుంది
విషాదం భవిష్యత్తుపై
రెప్పలు మూతపడేలా కమ్ముకుంటుంది
చూడవచ్చిన వారు
మీద పూలదండ వేసి
శవానికి పీడ పోయిందని
సంభ్రమాశ్చర్యాలతో నమస్కరిస్తున్నారు
ముందు
పాడె కడుతుంటారు
అటుమూల అగ్గిరాజేస్తారు
ఇటు డప్పు చప్పుడు మోగుతుంది
ఇంట్లో గుసరసల డబ్బు లెక్కలు సాగుతుంది
నలుగురు నాలుగు భుజాల మీద
మోసుకెళ్లి శ్మశానంలో దహనం చేసి
వెనుతిరిగి చూడకుండా
స్నానాలకు వెళ్ళిపోయారు.
శవయాత్రలో పాల్గొన్నవారంతా
అంత్యక్రియల మంచిచెడ్డల గురించి
మాట్లాడుకుంటూ చుట్టపక్కాలందరు
ఇల్లు చేరేసరికి
కుశల ప్రశ్నలతో
అందర్నీ పలుకరిస్తూ నేను
నువ్వు నన్ను చేరి
నేను నిన్ను కోరి
సుఖపడ్డదానికన్నా ఎక్కువ దుఃఖపడుతూ
మని ఉండగానే చనిపోయాం
బలుసాకు తింటూ బతికిపోయాం

**–జూకంటి జగన్నాథం**

రాలు కరువయ్యాయి.

ఓ సంధ్యవేళ –

ఇంట్లో ఎవ్వరూ లేరు. విశ్వం రెండు చేతుల్లో తల దూర్చుకుని దుఃఖంలో ఉన్నాడు. గదినిండా చీకటి!

"విశ్వం!" ప్రీతి పిలుపు.

ఊహించని సంఘటన. ఎదురు చూడని సంఘటన!

"ప్రీతీ!" నిలబడ్డాడు. ప్రతి గదిలో లైటేసింది.

"నన్ను మన్నించు విశ్వం".

"ప్రీతి! నువ్వేం తప్పుచేసావ్? నా బాధంతా నిన్ను గోడల కెక్కించిన ఆ సంఘటన నుండే!".

"పోనీ, వాళ్ళ తృప్తి. వాళ్ళకానందం".

"కాలేజీకి మరి రావా?"

"నాన్నకిష్టం లేని పని. నేను చెయ్యలేను విశ్వం!"

ఆ మాటే విశ్వం భవితవ్యాన్ని తేల్చేసింది. "మీ డాడీ ఏమన్నారు?" అన్నాడు.

"ఎందుకిలా జరిగింది? నిప్పులేకుండా పొగ రాదు కదా? నువ్వేమన్నా కాని పని చేసావా? నువ్వు పరువు తక్కువ పని చేస్తే నేను తలెత్తుకు తిరగ్గలనా?" అన్నారు.

"నన్ను నమ్మండి నాన్నా!" అని జరిగిందంతా చెప్పాను. మా కుటుంబాలకు కొన్ని ఆచారాలున్నాయి. కొన్ని సంప్రదాయాలున్నాయి. వాటిని నాన్న దాట లేరు. నాన్నను నేనే పరిస్థితుల్లోనూ దాటలేను. ఆయన ఈ చదువులు చాలన్నారు సరే నన్నా. బహుశః నిన్ను మళ్ళీ నేను కలవలేక పోవచ్చు. బట్!... ఐ లవ్యూ – ఐ లైక్యూ! 'ప్రేమ' అనే రెండక్షరాలు అమృత తుల్యమైనవి. ప్రేమంటే రెండు శరీరాల కలయికే అనే భ్రాంతి నాకు లేదు. రెండు మనసుల కలయిక మాత్రమే. నిజమైన ప్రేమ ఏనాటికీ తరగనిది చెరగనిది మరిచిపోలేనిది. మరువరానిది. నీ పాట నాకిష్టం. చాలా ప్రేమలు ఉన్నాదానికి లోనై బూడిదౌతున్నాయి. నిజానికి నేను పట్టుపడితే నా కోసం నాన్న కాదనలేరు కానీ – ఆయన లోలోన కుమిలిపోతారు. ఆయన నావల్ల ఖేదమవటం నాకామోదం కాదు. నీ మీద పవిత్రమైన భావన ఉంది. అది అలాగే నిలవాలి. నీ పాట నా గుండెల్లో సరిగమలు పలుకుతూనే ఉండాలి. సంగీతానికి మరణం లేదు. మన 'ప్రేమా' అలాటిదే!" అంది.

విశ్వపతి నిశ్శబ్దం మూట కట్టినట్లు ఉండిపోయాడు.

అతని కళ్ళు సజలాలయ్యాయి.

"విశ్వం!" ప్రీతి అతని కన్నీటిని తుడిచింది. "ఏడుస్తున్నావా?" అంది.

"కాదు ప్రీతీ! ఆనందం! నువ్వు నాకంటే ఉన్నతురాలివి. ఇన్నాళ్ళు సంపదలలోనూ. వంశంలోనూ మాత్రమే అనుకున్నా కానీ – నువ్వు హిమవన్నగానివి" అన్నాడు.

ఆమె అతని చేతులను తన చేతుల్లోకి తీసుకుంది.

వేళ్ళను సుతారంగా తడిమింది. పెదవులకు తాకించుకుంది.

"విశ్వం! ఈ నఖాగ్రాలు కత్తిరించినా మెలుస్తూనే ఉంటాయి. మన ప్రేమ ఎన్నేళ్ళయినా, ఎన్నాళ్ళయినా అలా చివురిస్తూనే ఉండాలి!" అంది.

ఆ తరువాత ఆమె వెళ్ళిపోయింది – ఎన్నో జ్ఞాపకాలు మిగిల్చి!

ఆమె వెళ్ళిపోయింది – ప్రేమకు గొప్ప నిర్వచనాన్నిచ్చి!

ఆమె వెళ్ళిపోయింది – భౌతికంగా ఒంటరి వాణ్ణి చేసి!

ఆ తరువాత–

కొన్నాళ్ళకి ఉద్యోగం, పెళ్ళి, కుటుంబ బాధ్యతలు – విశ్వాన్ని ప్రీతి ఆలోచనల నుండి దూరం చేసాయి. భార్యతో విశ్వానికి ఎలాటి ఇబ్బందులు రాలేదు. ఆమెకు ఇంటిపనీ, వంట పనీ తప్ప వేరే ఆలోచనలే ఉండవు. కూతురు పుట్టినప్పుడు 'కుంతీ' అని పేరు పెడతానంటే మాత్రం ఆ పేరు వద్దంది. 'ప్రీతి' అని పెడతానంటే కాదనలేదు. పుట్టింటి కొచ్చిన చెల్లెలు "ఓహో, మీ ఫ్రెండు 'ప్రీతి' కదూ, ఎంత గుర్తుగా పెట్టుకున్నావురా?" అన్నప్పుడు ఏ బాంబు పేలుతుందో అనుకున్నాడు గానీ 'ఓహో అందుకా అంత మురిసి పోతారు' అనేసి, ఆ తరువాత ఆ విషయాన్నే మరిచి పోయినప్పుడు మాత్రం భార్య విశ్వంకి ఉన్నతంగా కనిపించింది.

కానీ –

'కుంతికుమారి' పాట పాడుతున్నప్పుడల్లా వేసవిలో మలయమారుతంలా 'ప్రీతి' గుర్తుకొచ్చి గుండె గాయమయేది. 'పిల్లలూ, సంసార జంఝూటంలో తనను గురించి మరిచిపోయి ఉంటుంది. ఎప్పుడైనా కనపడినా మాటాడుతుందా?' అనే చిన్న వ్యధ అతనిలో కల్లోలం రేపేది.

"నాన్నా! అమ్మ మనకోసం ఎదురు చూస్తుంటుంది. వెళ్దామా?" అన్న ప్రీతి మాటలకు ఈ లోకంలోకి వచ్చిన విశ్వం "ఆఁ... వెళ్దాంరా!" అనేసి–

"సరే. వస్తానమ్మా. దర్శనం అయిందా?" అన్నాడు.

"ఆఁ... లేదండీ! రేపు కళ్యాణం ఉంది. అత్తగారూ మామగారూ ఆ ఏర్పాట్లలో ఉన్నారు".

"పాపని వదలాలనిపించటం లేదు" అని "పాప కెన్నేళ్ళు?" అన్నాడు.

"రేపు జులై 16 కదా. మూడెళ్ళి నాలుగొస్తుంది. రేపే అత్తగారి బర్త్‌డే. ఎల్లుండి పాపది. అత్తగారికి జులై 15 అంటే చాలా ఇష్టం. ఈ రోజు ఉత్తరాయణం చివరి రోజంట. ఈ రోజున చనిపోయే అదృష్టం రావాలని కోరుకుంటారామె!" అంది.

విశ్వం భరించలేక పోయాడు.

ప్రీతీశర్మ వాళ్ళకు చెప్పలేని జులై 15 ప్రత్యేకత విశ్వానికి మాత్రమే తెలుసు. ఆమె అతనికి దూరమైన రోజున పలికిన ప్రతి అక్షరం లోనూ అమృతం నింపింది.

"వస్తానమ్మా. వస్తాబాబూ!" మనసు ప్రీతిశర్మను చూడాలని మొరాయిస్తున్నా విశ్వం అక్కడ నిలబడలేక ముందుకు అడుగు వేసాడు. మనసునిండా పరుచుకున్న వెన్నెలలో జలకాలాడుతూ, మరో జన్మకూ ఆమె హృదయంలో అలాటి చోటే సంపాదించాలని కోరుకుంటూ!

*

రచయిత సెల్ నెం: **9440059067**